నేటి దినపత్రిక
18వ సంవత్సరం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,8 జనవరి 2025 8 పేజీలు

## నేడు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటన




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. జీలుగు మిల్లి మండలం, బర్రింకలపాడు గ్రామంలో బుధవారం ఉదయం 11గంటలకు జరుగు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే స్టాండింగ్ కమిటీ మీటింగ్‌లో పాల్గొంటారు. 6 ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తున్న నేషనల్ హైవే (365–బిబి) జీలుగుమిల్లి – పట్టిసీమ వరకు రోడ్డు ప్రారంభోత్సవ కార్యాక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపి పాల్గొంటారు.

### డయాలసిస్ సెంటర్ పనుల తీరుపై

# ‘మంత్రి’ ఆగ్రహం

**– నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ‘నిమ్మల’ హెచ్చరిక**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న డయాలసిస్ సెంటర్ పనుల జాప్యం తీరుపై రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి నెలాఖరు లోగా ప్రారంభించుకునేలా వారం రోజుల్లోగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన మంగళవారం పాలకొల్లు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న డయాలసిస్ సెంటర్ పనులను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. పనులను మసిపూసి మారేడు కాయ చేసేలా చేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు. గదిలో స్లాబ్ పైభాగంలో ఉన్న బూజును పరిశీలించిన మంత్రి సీరియస్‌గా పనులు చేయండి. బూజు దులపకుండా గోడకు మక్కుపెట్టే పనులు ఎలా చేస్తారని నిలదీశారు. 5రోజుల్లో జరగాల్సిన పనిని నెల రోజులు దాటిన చేయకపోవడం ఏమిటంటూ ప్రశ్నించారు. మీ ఇంటి వద్ద పనులు ఎలా చేసుకుంటారో

- తరువాయి 2లో..

## 4 చోట్ల పీసా కమిటీలు ఏకగ్రీవం - 6 చోట్ల ఎన్నికలు వాయిదా

**– ఎంపీడీవో వెంకటలక్ష్మి వెల్లడి**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి మండలంలో పీసా కమిటీ ఎన్నికలు పది చోట్ల నిర్వహించగా నాలుగు చోట్ల ఏకగ్రీవం కాగా ఆరు చోట్ల ఎన్నికలు వాయిదా పడినట్లు ఎంపీడీవో కే వెంకటలక్ష్మి తెలిపారు. ఎంపీడీవో వెంకటలక్ష్మి తెలిపిన వివరాలు ప్రకారం ఉన్నతాధికారులు ప్రకటించిన పది పీసా గ్రామాలలో నాలుగు గ్రామాలు ఏకగ్రీవం కాగా వాటిలో అంకన్న గూడెం, దిబ్బగుడెం, పుచికపాడు, రాచన్నగూడెం గ్రామాలలో పిసా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు. అలాగే జీలుగుమిల్లి కామయ్య పాలెం,

- తరువాయి 2లో..





## కోడిపందాలు
# నిర్వహించడం నేరం

**– నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేయండి**
**– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కోడిపందేలు నిర్వహించడం నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం కోడిపందాల నిషేధ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సంక్రాంతికి సమయంలో జిల్లాలో సంప్రదాయ ఇంకా చట్టవిరుద్ధమైన కోడిపందాలను నిరోధించే ప్రయత్నాలను ముమ్మరం చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ యాక్ట్, 1974, సెక్షన్ 9(1), సెక్షన్ 9(2) కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ (డీఎస్‌పీసీఏ) చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ నిషేధం అమలుకు గాను పశుసంవర్ధక శాఖ అధికారులు, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈబృందాలు గ్రామ స్థాయిలో జరుగుతున్న కోడిపందేల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరి స్తాయన్నారు.కోడిపందేలు నిర్వహించకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం,నిర్వహించే వారిపై కేసులు

- తరువాయి 2లో..

### ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్‌కు

## జీవితకాల సాఫల్య పురస్కారం

**– ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావుకు పలువురి అభినందనలు**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని(లైఫ్ టైమ్ అచ్చీవ్‌మెంట్ అవార్డ్) ఇటీవల అందుకున్నారు.ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్ (ఐసిఐ) హైదరాబాద్ సెంటర్ నిర్వాహకులు సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విశేష సేవలందించిన వారిని ఏటా గుర్తించి వారిని అవార్డులతో సత్కరించటం ఆనవాయితీగా వస్తోంది. దీనిలోభాగంగా 2024 సంవత్సరానికి గాను సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విశిష్ట సేవలందించిన ఆచార్యులు రమణారావును అవార్డుకు ఎంపిక



చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఐసిఐ హైదరాబాద్ సెంటర్ చైర్మన్ డాక్టర్

- తరువాయి 2లో..

## మూగజీవాల పట్ల కరుణ,జాలి ఉండాలి

**– సంక్రాంతి పండుగ నెపంతో కోడిపందాలను వేసి హింసించొద్దు**
**– అలా చేస్తే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశువుల సంరక్షణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా జంతు సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జంతువులు పట్ల దయ, కారుణ్యం కలిగి ఉండాలన్నారు. పశువులను శారీరకంగా హింసించడం చట్టరీత్యా నేరమని మూగ జీవాలను హింసించే వారిపై కఠిన చర్యలు




తీసుకుంటామని హెచ్చరించారు. జంతు సంరక్షణ సామాజిక బాధ్యత అన్నారు. పందాలు, బరులు నిర్వహించిన పాల్గొన్న చట్టరీత్యా నేరమని అన్నారు. ఎక్కడ పందాలు, బరులు ఏర్పాట్లు కాకుండా క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా

- తరువాయి 2లో..

# చెట్ల మాటన ఉండి విద్యార్థులను బెదిరిస్తున్న వ్యక్తి పట్టివేత



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నగరంలోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో గత కొద్దిరోజులుగా ఓ వ్యక్తి చెట్ల మాటన ఉండి రకరకాల శబ్దాలు చేస్తూ అటువైపుగా వెళ్తున్న విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. సమాచారం అందుకున్న ఏలూరు అభయ రక్షకతల టీం గత రెండు రోజులుగా ఆ ప్రాంతంలో గస్తీ పెంచి మఫ్టీలో ఒక పోలీస్ కానిస్టేబుల్నుతో ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేశారు. ఆ చెట్ల చాటున ఉన్న వ్యక్తి మంగళవారం సాయంత్రం ఎట్టకేలకు అభయా రక్షక దళ టీంకు చిక్కాడు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతిప్రియ మాట్లాడుతూ ఏలూరు రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సిబ్బంది ఎవరో ఒకరు చెట్ల మాటనే ఉండి రకరకాల శబ్దాలు చేస్తూ అటువైపుగా వెళుతున్న మహిళలను యువతులను విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేశారని ఆమె తెలిపారు. దీనిపై రెండు రోజులుగా నిగా ఏర్పాటు చేసి అది మనిషా లేక ఏదైనా జంతువా అనే సందిగ్దంలో చివరికి అది మనిషిగా గుర్తించామని తెలిపారు. రెండు రోజులపాటు నిరంతరం నిఘా ఏర్పాటు చేసి అతన్ని పట్టుకున్నట్లు క్రాంతి ప్రియ స్పష్టం చేశారు.

అతన్ని అదుగులకు తీసుకున్నట్లు స్పష్టం చేశారు పూర్తి వివరాలు తెలుసుకుంటున్నామని ఎందుకు అతను ఇలా చేస్తున్నాడో అనే అంశాన్ని మూడో పట్టణ పోలీసులు పూర్తిగా విచారించనున్నారని ఆమె తెలిపారు. అతని మూడో పట్టణ పోలీసులకు అప్పగించమని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. అభయ రక్షకుల టీంకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

## విజ్ఞాన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** భారతీయులకు పెద్ద పండుగ అయిన సంక్రాంతిని సాంప్రదాయ పద్ధతిలో ప్రతి ఒక్కరు కుటుంబముతో సంతోషంగా నిర్వహించుకోవాలని విజ్ఞాన్ పాఠశాల ప్రిన్సిపాల్ జి. నాగలక్ష్మి కోరారు. మంగళవారం సంక్రాంతి సంబరాల వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయాన్ని మన పిల్లలకు విద్యార్థి దశ నుంచే వారికి నేర్పించాలని, అంతేకాకుండా మనం జరుపుకునే సంక్రాంతి సంబరాల్లో పర్యావరణ,సామాజిక విలువలతో కూడినటువంటి సంక్రాంతి పండుగ, విలువను పిల్లలకు తెలియ చేయాలని ఆమె అన్నారు విద్యార్థులు సమాజంలో విలువలు కలిగి,క్రమశిక్షణ, సామాజిక సేవ చిన్నతనము నుండి అలవర్చుకోవాలని పెద్దలంటే గౌరవం, పేదలపై జాలీ, దయ కలిగి ఉండాలని ఆమె తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా తమ విద్యార్థిదశ నుండి కృషిచేసి ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా వారు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని సాధించాలని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత,జి పి.రంగారావు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 48 మందికి ఉద్యోగాలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డి.ఎల్.డి.సి/ఐ.టి.ఐ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా లో 92 మంది యువత హాజరుకాగా వారిలో 48 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఏలూరు జిల్లా నైపుణ్యాభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు , కళాశాల ప్రిన్సిపాల్ ఉగాది రవి తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఫ్లిప్కార్ట్, మీషో, రిలయన్స్, శౌర్య బిసినెస్ సొల్యూషన్స్ కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో సెట్ వెల్ సి.ఈ.ఓ ప్రభాకర్, ఇ.ఓ.వి.జి వరలక్ష్మి , ఎ.పి.ఎస్.ఎస్.డి.సి సిబ్బంది వి.కిషోర్, కె.రాంబాబు, సునీల్ కుమార్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# బియ్యం సేకరణ వేగవంతం చేయాలి

### : జేసి రాహుల్ కుమార్ రెడ్డి



**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** పాలకోడేరు మండలం పెన్నాడ ఎఫ్‌సి ఐ గిడ్డంగిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గిడ్డంగికి చేరుకున్న బియ్యం లోడులను జాప్యం లేకుండా త్వరితగతిన అన్లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోజులో 60 వాహనములు తగ్గకుండా అన్లోడు చేసుకునేలా తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఏ రోజు కారోజు ఆన్లైన్లో ధ్రువీకరించాలన్నారు. బియ్యం భద్రపరచడంలో నాణ్యత, ప్రమాణం తప్పనిసరిగా పాటించాలన్నారు. బియ్యం సేకరణ వేగవంతం చేసి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివ రామ ప్రసాద్, డిపో మేనేజర్ ఆనంద్, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ జయశంకర్, ఏఎం టెక్నికల్ మహమ్మద్ ఇబ్రహీం, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంటీవీ వైరస్‌పై రెడ్‌క్రాస్‌చే అవగాహన ర్యాలీ




ఏలూరు, మేజర్ న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో హెచ్.ఎం.పి.వి వైరస్‌పై అవగాహన ర్యాలీని రెడ్ క్రాస్ వాలంటీర్లు స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి ఫైర్‌స్టేషన్ మీదగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఎంపివి వైరస్ పై ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈ వైరస్ పై అవగాహన కలిగి ఉండి, మాస్కులు ధరించడం, సామాజిక దూరాన్ని పాటించడం, చేతులు శుభ్రపరచుకోవడం, జన సందోహాలకు దూరంగా ఉండటం వంటివి చేస్తే సరిపోతుందని అన్నారు. ప్రస్తుత శీతకాలం దృష్ట్యా వేడి ఆహార పదార్థాలు, పానీయాలు సేవించడం మంచిదని అన్నారు. చిన్నపిల్లలు, వయోవృద్ధులు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తలు పాటించాలని కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రోడ్లపై వెళ్లే పాదచారులకు, వాహనదారులకు, 400 మందికి మాస్కులను పంపిణీ చేశారు .

రెడ్ క్రాస్ సభ్యుడు ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరూ కలిసి సమిష్టిగా జాగ్రత్తలు పాటిస్తూ హెచ్‌ఎం పివి వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం, టి రామారావు, డిఆర్ సిహెచ్ నారాయణ డాక్టర్ జి స్పందన, పిఆర్ఓకేవి రమణ, రెడ్ క్రాస్ నర్సింగ్ విద్యార్థినీలు, ట్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ పనుల తీరుపై 'మంత్రి' ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

అలాగే చెయ్యండి. లేకపోతే వదిలి వెళ్లిపోండి అంటూ మంత్రి రామానాయుడు సీరియస్ అయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగా డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేశారన్నారు. గత చంద్రబాబు హయాంలో వంద పడకల ఆసుపత్రికి రూ 12.60 కోట్లు మంజూరు కాగా గత ప్రభుత్వంలో చేపట్టిన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల్లోనూ ఆలస్యంపట్ల మంత్రి అసంతృప్తివ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన ప్రజా ఉపయోగాలలేని పనులనాణ్యత లోపాలను సరిదిద్దకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు ,ఏజెన్సీని హెచ్చరించారు.ఆయనతో ఏపీఎంఎస్ఐడిసి డీఈఈ శ్రీనివాస్ రెడ్డి,ఆసుపత్రి సూపరిండెంట్ రవికుమార్, వైద్యులు వర్మ,సంతోష్ కుమార్, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, బోనంనాని, కర్నేన గౌరునాయుడు, పొట్నూరి శ్రీనివాస్, ధనాని సూర్యప్ర కాష్, బిరుదుకోట శేఖర్, చినిమిల్లి గణపతి,బోనం మునుసూబు తదితరులు పాల్గొన్నారు.

## 4 చోట్ల పీసా కమిటీలు ఏకగ్రీవం - 6 చోట్ల ఎన్నికలు వాయిదా

మొదటిపేజీ తరువాయి

గంగన్నగూడెం, చీమలవారిగూడెం, దర్భ గూడెం, లక్ష్మీపురం గ్రామాలలో ఎన్నిక వాయిదా పడినట్లు తెలిపారు. మంగళవారం జరిగిన ఎన్నికల వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నట్లు ఎంపీడీవో వెంకటలక్ష్మి తెలిపారు.

## కోడిపందాలు నిర్వహించడం నేరం

మొదటిపేజీ తరువాయి

నమోదు చేయడం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పశుసంవ ర్ధక శాఖసంయుక్త సంచాలకులు డా.టి.గోవిందరాజు, వెటర్నరీ అసిస్టెంట్‌సర్జన్లు డా.హర్ష,డా.జాహ్నవి,ప్రభృతులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్‌కు జీవితకాల సాఫల్య పురస్కారం

మొదటిపేజీ తరువాయి

వెంకటేశ్వరావు చేతులమీదుగా రమణారావు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు.అవార్డు గ్రహీత రమణారావు కు ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ డాక్టర్ జిఆర్కే శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ హిమబిందు, పలువురు విభాగాధిపతులుప్రత్యేకఅభినందనలు తెలియ జేశారు. **-విద్యాభ్యాసం**-డాక్టర్ ఎన్.వి.రమణారావు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో బి.ఈ, ఐఐటి ఢిల్లీ నుంచి ఎంటెక్, పి.హెచ్.డి, పోస్ట్ డాక్టరేట్‌ను యూ.కేలోని యూనివర్సిటీ ఆఫ్ వేల్స్ (స్వాన్సి) నుంచి సివిల్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌లో (డిగ్రీలు) పట్టాలను అందుకు న్నారు. **-సహాయ ఆచార్యునిగా –** బోధనపై మక్కువతో రమణా రావు1985లోనే సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యునిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. జేఎన్టీయూ రిజిస్ట్రార్‌గా, రెక్టారుగా,డైరెక్టర్‌గా ఇలా ఎన్నో అడ్మినిస్ట్రేటివ్ పోస్టులను నిర్వహించడంతోపాటు వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్‌గా ఏపీ నిట్ మొట్టమొదటి ఇంచార్జ్ డైరెక్టర్‌గా పనిచేశారు. బాధ్యతలను సక్ర మంగా నిర్వహించడంతో పాటు ఆయా పదవులకే వన్నె తెచ్చారు. **-186 పరిశో ధనా పత్రాలు ప్రచురణ** -ప్రొఫెసర్ రమణారావు మూడు పుస్త కాలకు సంపాదకత్వం వహించారు. జాతీయ, అంతర్జాతీ య జర్నల్స్, కాన్ఫరెన్సెలలో 186 పరిశోధనా పత్రాలను ప్రచురిం చారు. 12 సమావేశాలు, వర్క్ షాపులను నిర్వహిం చటంతో పాటు 215 ఆహ్వానిత ఉపన్యాసాలిచ్చి ఎంతోమంది విద్యార్థు లకు స్ఫూర్తిగా నిలిచారు. 13 మంది పిహెచ్డి విద్యార్థులకు మార్గదర్శిగా వ్యవహరించి నాణ్యమైన పరిశోధనా పత్రాల (రీసెర్చ్ పేపర్లు) రూపకల్పనకు ఎంతగానో కృషి చేశారు. ప్రముఖ సంస్థల నుండి పలు అవార్డులు అందుకున్నారు.

## మూగజీవాల పట్ల కరుణ,జాలి ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ఉండాలన్నారు. ఎక్కడికక్కడ నిఘాలు ఏర్పాటు చేసి తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు మాట్లాడుతూ కోడి పందాలు, బరులు నిర్వహించకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బైండోవర్స్ కూడా చేయడం జరుగుతుందన్నారు. కోడిపందాల నిషేధంపై గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కె. మురళీకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, జిల్లా జంతు సంక్షేమ సంఘం అధికార, అనధికార సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ శిక్షణా తరగతుల సేవలను వినియోగించుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ అంశాలలో అవగాహన కల్పించేందుకు, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు వెలుగు కార్యాలయం వయోజన విద్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ శిక్షణా తరగతుల సేవలను వినియోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలు వెలుగు కార్యాలయంలో మంగళవారం ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదైన నిరక్షరాస్యులను. అక్షరాస్యులుగా మార్చే క్రమంలో నిర్వహిస్తున్న అక్షరాస్యత తరగతుల కార్యక్రమంలో భాగంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వెలుగు కార్యాలయ భీమడోలు ఎపిఎం రత్నకుమారి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్ని వయోజన విద్య సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ పరిశీలించారు. ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా మారుతున్న నిరక్షరాస్యులు తమ శిక్షణా కార్యక్రమం పూర్తి అయిన తరువాత తమ పరిధిలో గల నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారేందుకు సహకరించాలని కోరారు. మండలంలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులందరూ సంపూర్ణ అక్షరాస్యులుగా మారేందుకు కృషి చేయాలని, జిల్లాస్థాయిలో మండలానికి గుర్తింపు తేవాలని కోరారు. వెలుగు కార్యాలయ ఎపిఎం. రత్నకుమారి మాట్లాడుతూ, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉల్లాస్ తరగతుల ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులను డిజిటల్, ఫంక్షనల్, ఫైనాన్షియల్ లిటరసీ కల వారిగా మార్చేందుకు అవసరమైన శిక్షణను అందజేస్తున్నామన్నారు. దీనివల్ల స్వయం సహాయక సంఘ సభ్యులు మా బ్యాంక్, ఇతర కార్యక్రమాలను నేరుగా నిర్వహించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. తొలివిడతగా 250 మంది నిరక్షరాస్య స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులను ఉల్లాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సొసైటీల ఎన్నికలపై టిడిపి నేతల సమాలోచనలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమల పాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు మాసిరెడ్డి హరిబాబు ఇంటి వద్ద, మంగళవారం ఉదయం మండలంలోని 6 సొసైటీల పరిధిలో ఉన్న గ్రామాల నాయకులతో మండలపార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ అధ్యక్షతనసమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 6 సొసైటీలలో సొసైటీ అధ్యక్షులు ఎన్నికకు ఆశావాహుల జాబితాను తీసుకుని నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి అందరం కట్టుబడి పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరస్వామి స్వామి చౌదరి,మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య,మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను,మాజీ వైస్ ఎంపీపీ జంగా ప్రసాద్ రెడ్డి, రేగంటి రాంబాబు,చింతమనేని హనుమంతరావు, ఇమ్మడి రత్నాజీ, పావులూరి నెహ్రు, వీరంకి వెంకన్న బాబు,వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పల్లగాని, మచ్చాను సన్మానించిన మండల వైసిపి నాయకులు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన వైసీపీ నాయకులు, వైసీపీ మాజీ మండల అధ్యక్షులు పల్లగాని నరసింహారావు ,వైయస్సార్ సీపీ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీగా నియమితులైన ప్రముఖ వైసీపీ సీనియర్ నాయకులు మచ్చ హరిబాబులను మంగళవారం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు శాలువా కప్పి, బొకేలతో, పూలదండలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రంలో ఆగిరిపల్లి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మల్లంపల్లి రవిశేఖర్,కంబాల ప్రదీప్, నల్లమోతు కాంచన రావు, బొర్లపూడి తిరుపతిరావు,కోటా వీరాస్వామి, లింగంపల్లి లాజర్, లాము సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణాల మంజూరు, రికవరీలో ప్రథమస్థానంలో ఆగిరిపల్లి మండలం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఏపిఎం దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్య సంఘం కార్యదర్శి సయ్యద్ భాషీరా అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో ఏపీఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలం రుణాల రికవరీలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని, బ్యాంకు లింకేజీ రుణాల మంజూరు లో కూడా జిల్లాలో ముందంజంలో ఉందని, మండలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసుకునే ఉత్పత్తులకు మై స్టోర్ అనే యాప్ ద్వారా, అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి సంస్థల లాగా, ఇంటి వద్దకే డ్వాక్రా ప్రొడక్ట్స్ సప్లై చేయటం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలో ఉండి, డ్వాక్రా ఉత్పత్తుల తయారు చేసే వాళ్ళు ఎవరైనా సరే మై స్టోర్ యాప్‌లో నమోదు చేయించుకుని,ఆదాయం ద్వారా అభివృద్ధి చెందాలని కోరారు.

ఏరియా కోఆర్డినేటర్ త్రిపుర సుందర్రావు మాట్లాడుతూ మొబైల్ బుక్ కీపింగ్,స్త్రీనిధి, ఉన్నతి మొదలైనటువంటి లోన్లు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా వయోజన విద్య కార్యక్రమంలో భాగంగా 27 వాలంటీర్ టీచర్స్‌లకు, అక్షర వెలుగు సంక్షిప్తవాచకం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో లీగల్ కోఆర్డినేటర్ పసిగళ్ల ప్రసాదు, శ్రీనిధి మేనేజర్ గోపి,సీసీలు దివ్య,లక్ష్మి హుస్సేన్ బి,కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు,అకౌంటెంట్ రజిత, వివోఏలు, వివో ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు మంచి - చెడులపై అవగాహన కలిగి ఉండాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** కిశోర బాలికలు మంచి– చెడు స్పర్శల మధ్యగల అంతరాయం గురించి అవగాహన కలిగి ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలు హైస్కూల్లో మంగళవారం సాయంత్రం కిశోర్ బాలికా వికాసం 2.0 కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ,కిశోర్ బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. దీనికి సచివాలయ మహిళా సంరక్షణ అధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని, వివిధ విభాగాలకు చెందిన మరొక ఐదుగురు సభ్యులుగా ఉంటారని తెలిపారు. వీరు బాల్యవివాహాల నిరోధం, పొస్కో చట్టం ఉల్లంఘన, స్వీయ రక్షణ చేసుకునే విధానం,వృత్తి విద్య, జీవనోపాధి అవకాశాలు వంటి అంశాలలో కిశోర బాలికలకు అవసరమైన సలహాలు ,సూచనలు చేయడంతో పాటు వివిధ రూపాలలో సహకరిస్తారని పేర్కొన్నారు. వారికి ఏమైన ఇబ్బందులు ఎదురైతే 1908 ఫోన్ నెంబర్ సహకారం తీసుకోవడం వంటి అంశాలు గురించి తెలియజేస్తారని చెప్పారు.

## కొల్లేరు మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలి




**కైకలూరు,మేజర్ న్యూస్ :** కొల్లేరు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కైకలూరు ట్రావెల్స్ బాంగ్లాలో ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల కొల్లేరు సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఇప్పటికే కొల్లేరులో జీవనం సాగించేందుకు ప్రజలు అనే ప్రయాసలు పడుతున్నారని ఈ నేపథ్యంలో సాంప్రదాయ వేటను కొనసాగించే చెరువులు సైతం అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కొల్లేరు మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కొల్లేరు సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డీ సాధికార రాష్ట్ర కన్వీనర్ బలే ఏసు రాజు, నాయకులు సైదు సత్యనారా యణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు త్రినాధ రాజు, మండవల్లి జడ్పిటిసి ముంగర మల్లికార్జున, జనసేన నాయకులు కొల్లిబాబి రెండు జిల్లాల కొల్లేరు లంక గ్రామాల పెద్దలు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన శిక్షణా కేంద్రం ప్రారంభం

**– రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రత్నారావు**



**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరులో విద్యాంజలి కాలేజీ ఆవరణలో పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం చేతివృత్తి దారులైన నాయి బ్రాహ్మణ అలాగే ప్రతి సేతి వృత్తిదారు డు ఈ ట్రైనింగ్ సెంటర్లో ట్రైనింగ్ తీసుకుని వారు జారీ చేసే సర్టిఫికెట్ ఆధారంగా ప్రభుత్వ బ్యాంకుల్లో న్లకు అర్హత పొందే విధంగా ఈ కార్యక్రమాన్ని మన భారత ప్రధాని ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి చేతి వృత్తి దారుడు వినియోగించుకోవలసినదిగా కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొత్తపల్లి విజయకుమార్, మలువల అచ్చారావు, కొత్తకోట స్వామి, మాటూరి పండు, నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత





**– బ్యాంకర్లు నిర్దేశించిన రుణ మంజూరు లక్ష్యాలు పూర్తి చేయాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం బిసి.,ఎస్సీ కార్పోరేషన్ల యాక్షన్ ప్లాన్ కింద స్వయం ఉపాధి పథకాల మంజూరులో బ్యాంకర్లు వారికి కేటాయించిన రుణ లక్ష్యాలను త్వరతగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం బ్యాంకర్ల సమావేశం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో బి.సి.,కార్పొరేషన్ 2024-25 యాక్షన్ ప్లాన్ ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన యువతకు ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకంలో ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో 1901 స్వయం ఉపాధి పథకం యూనిట్లు ఏర్పాటుకు 36.49 కోట్ల రూపాయలు మంజూరయ్యా యన్నారు. అదేవిధంగా ఆర్ధికంగా వెనుకబడిన వర్గాలకు ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం ద్వారా 215 మంది యువతకు 4.30 కోట్ల రూపాయలతో యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. బీసీ నిరుద్యోగ యువకులకు 38 జనరిక్ మెడికల్ షాపులను 3.04 కోట్ల రూపాయలతో యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. యూనిట్ వ్యయంలో 50 శాతం బ్యాంకర్లు రుణాలుగా మంజూరు చేస్తారని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. అదేవిధంగా ఎస్.సి., కార్పొరేషన్ 2024-25 యాక్షన్ ప్లాన్ ద్వారా షెడ్యూల్డ్ తరగతులకు చెందిన యువతకు స్వయం ఉపాధి పథకంలో ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో 25.91 కోట్ల రూపాయలతో 750 స్వయం ఉపాధి పథకం యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. ఈ పథకంలో లబ్ధిదారుడు 10 శాతం తన వాటాగా చెల్లించవలసి ఉంటుందని, బ్యాంకర్లు 50 శాతం రుణాలు అందిస్తారని, ప్రభుత్వం 40 శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు.దరఖాస్తులను మండల స్థాయిలో ఎంపిడిఓలు పరిశీలించి, అర్హులైన వారి దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, బిసి కార్పొరేషన్ ఈడి పుష్పమణి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాశ్,ఎల్డిఎమ్ నీలాద్రి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కబాడీ పోటీలకు 'దేశం' నేత నాయుడుకి ఆహ్వానం

**నరసాపురం,మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఈనెల 14 జాతీయస్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయి. మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో ఈనెల 18 వరకు ఈ పోటీలు జరుగుతాయి. పోటీలకు హాజరు కావలసిందిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడుకు మంగళవారం ఆహ్వానం అందించారు. కొవ్వలి నివాసంలో యాదవ రెడ్డి మహేష్, మమ్ము, సత్యనారాయణ తదితరులు కలసి ఆహ్వాన పత్రిక అందించారు. రుస్తుం బాధలో జరగబోవు ఈ పోటీలలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి స్త్రీ పురుష కబడ్డీ క్రీడాకారులు పాల్గొననున్నారు.



# ఘనంగా సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల స్నాతకోత్సవ వేడుకలు





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో సోమవారం సాయత్రం 18వ స్నాతకోత్సవాన్ని,బీడీఎస్ విద్యార్థుల 14వ స్నాతకోత్సవాన్ని ఏండిఎస్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఏలూరు పీఠాధిపతులు,విశాఖపట్నం పాలనాధికారి మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ బి.రాధికా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్‌గా చదవటానికి 25 సంవత్సరాలు కష్టపడి చదువు కొనసాగుతుందని ఇకనుంచి మీ కష్టానికి ప్రతిఫలం సాగి స్తారని దంత వృత్తిలో మంచి సేవ చేసి మంచి డాక్టర్‌గా పేరు సంపాదించుకోవాలని వారికి సూచించారు. తమిళనాడు రాష్ట్రం మైలాపూర్ ఆర్చ్ బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ జార్జ్ అంతోని స్వామి,ఖమ్మం డయాసిస్ బిషప్ రెవరెండ్ ప్రకాష్ సిగిలి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ బిడిఎస్,ఎండిఎస్ విద్యార్థులకు స్నాతకోత్స వాన్ని కరస్పాండెంట్ , సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ సారథ్యంలో జరిగింది. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఎన్.స్లీవ రాజు పర్యవేక్షణలో జరిగింది. విద్యార్థులకు పట్టాలు అందించి కళాశాల బెస్ట్‌అవుట్‌గోయింగ్ విద్యార్థులకు, యూనివర్సిటీ టాపర్స్‌కి, కళాశాల టాపర్స్‌కి మెమొంటోలు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డయాసిస్ వికార్ జనరల్ ఫాదర్ పి.బాల,చాన్సలర్ బాబుజార్జ్,విడిఎంసి ట్రస్ట్ మెంబర్స్, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫిలిప్స్ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ పి.జాకబ్, ఫాదర్ ఐ మైకేల్ ,ఫాదర్ ఇంజేపాల్ ,ఫాదర్ బిరాజు, కన్యా స్త్రీలు కళాశాల హెచ్‌డిఓలు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో మెరిసిన తణుకు శ్రీ చైతన్య విద్యార్థులు

**- స్మార్ట్ ఆంధ్ర హెక్టాన్ 2024లో ప్రతిభ**






**తణుకు,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక పరిజ్ఞానంలో విజ్ఞానాన్ని పెంపొందించే దిశగా స్మార్ట్ ఆంధ్ర హెక్టాన్ 2024 పేరుతో నిర్వహించిన వివిధ పోటీలలో జూనియర్ విభాగంలో వివిధ పాఠశాలలకు చెందిన 44 టీములతో కూడిన విద్యార్థులు పోటీ పడగా శ్రీ చైతన్య విద్యార్థులు పోటీ చేసిన పదివిభాగాల్లో 9 విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. అశోక్ కుమార్ రెబ్బ,డాక్టర్ నాగభూషణ్ రెడ్డి బృందంఆధ్వర్యంలో తణుకు ప్రభుత్వ ఎస్‌సిఐఎం కళాశాల నందు జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీల నిర్వహించారు. జూనియర్ విభాగంలో హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు, సీనియర్ విభాగంలో కళాశాలకు చెందిన విద్యార్థులు పోటీ పడగా మంచి ప్రతిభను కనపరిచిన విద్యార్థినీ విద్యార్థుల విభాగాలకు నగదు బహుమతులు అందజేశారు. తణుకు శ్రీ చైతన్యకు చెందిన 9వ తరగతికి చెందిన వంశీ,గోపిల బృందానికి తొలి బహుమతిగా 20వేల రూపాయలు నిర్వాహకుల నుండి అందుకున్నారు. దివ్యమణి టీం,అభి టీం జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానంలో పది వేల రూపాయల చొప్పున బహుమతి అందుకున్నారు. మరో ఐదు గ్రూపులు ప్రోత్సాహక బహుమతులుగా నగదుబహుమతులు అందుకున్నారు.

బహుమతులు అందుకున్న ప్రతి ఒక్కరిని ఏజీఎం ప్రార్ధసారథి, రీజనల్ కోఆర్డినేటర్ రామారావు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సురేఖ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసరావు, ఏవో రాము, సైన్స్ ఉపాధ్యాయులు రాజు, రమ్య, తరుణ్ పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో జిల్లా మహిళా సమాఖ్య నూతన సభ్యుల భేటీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా సమాఖ్య, ఏలూరు జిల్లా పాలకవర్గ సభ్యులు మంగళవారం కలెక్టరేట్లోని జిల్లాకలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసే ఉత్పత్తులు ఈ కామర్స్(ఒఎన్‌డీసీ ) ద్వారా మార్కెటింగ్ జరిగేలా చూడాలని, ఉల్లాస్ కార్యక్రమములో పాల్గొని వయోజన విధ్య కొరకు మరింత కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు పూసం గంగ రత్నం,ఉపాధ్యక్షురాలు ఆవుల స్వర్ణ కుమారి, కార్యదర్శి తోట కృపామణి, సహాయ కార్యదర్శి సయ్యద్ సుల్తానా,కోశాధికారి గోళ్ళ శాంత కుమారి ప్రభృతులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను అగ్రస్థానంలో నిలపండి

**– విద్యార్థులు నూరు శాతం పరీక్షలకు హాజరవ్వాలి**

**– స్ఫూర్తి కలిగించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** 10వ తరగతి పరీక్షలకు నూరు శాతం విద్యార్థులు హాజరవ్వాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుంచి కలెక్టర వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 249 ప్రభుత్వ, జిల్లాపరిషత్ హైస్కూల్లోని 10వ తరగతి విద్యార్థులతో మార్చి నెలలో నిర్వహించే 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన అంశాలపై విద్యార్థినీ, విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, వారిలో పరీక్షలంటే ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా కలక్టర్ వెట్రిసెల్వి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 23వేల మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు జిల్లాలో పరీక్షలకు హాజరుకానున్నారని, నూరుశాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పదోతరగతి పరీక్షల ఉత్తీర్ణతలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ప్రథమస్థానం సాధించేలా విద్యార్థులసమాయత్తం చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పరీక్షలకు ఇంకా 60 రోజులు ఉన్నాయని భయపడకుండా రెండు నెలలు ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనలు పాటిస్తే తప్పకుండా అందరూ ఉతీర్ణులు అవుతారని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ రెండు నెలలు విద్యార్థులు టి.వి.లు, ఫోన్ లకు దూరంగా ఉండి పదోతరగతికి సంబంధించిన టెక్స్ బుక్స్ తోపాటు సపోర్టుగా ఇచ్చిన విజయకేతనం మెటీరియల్ పుస్తకాన్నిబాగా అభ్యసిస్తే మంచిమార్కులతో ఉత్తీర్ణులవుతారని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పరీక్షల గురించి ఆంధోళన, భయంను విడనాడి రోజూ ఉదయం, సాయంత్రం బీతింగ్ ఎక్సర్ సైజ్ చేసి మంచి ఆహారాన్ని, ఎక్కువ మంచినీరు త్రాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాసుల ద్వారా భోదిస్తున్న పాఠాలను క్షుణంగా అభ్యాసించాలని అన్నారు. ఇంజనీరింగ్, డాక్టర్, కలెక్టర్ తదితర ఉద్యోగాలకు ముందుమెట్టు పదోతరగతి ఉత్తీర్ణతేనని వీటిలో మంచి మార్కులు సంపాదిస్తే భవిష్యత్ 20 సంవత్సరాల్లో మీరు కోరుకున్న ఉన్నత విద్యను పొందవచ్చని చెప్పారు. కొన్ని పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఈ రెండు నెలల్లో ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేకమైన శ్రద్ధచూపి ఉత్తీర్ణత పొందేలాగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతూ వారియొక్క స్ఫూర్తిని సంకల్పాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుక్కునూరుకు సంబంధించి ట్రైబల్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపించడానికి ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

# పౌర సరఫరాలు సక్రమంగా నిర్వహించేందుకు సహకరించండి

**– జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి**

**ఏలూరు, మేజర్ న్యూస్:** పౌరసరఫరాలు సక్రమంగా నిర్వహించేందుకు డీలర్లంతా కృషి చేయాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సూచించారు. ఏలూరు జిల్లా డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళవారం ఏలూరు జిల్లా అధికారులకి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డిని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. తర్వాత డిఎస్ఓ సత్యనారాయణ రాజు, పౌర సరఫరాల జిల్లా మేనేజరు వి.శ్రీలక్ష్మి, ఏఎస్ఓ ప్రతాప్ రెడ్డి లను కలిసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో జిల్లా ముఖ్య కార్యదర్శి అత్తలూరి ఉదయశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొలుసు లక్ష్మణరావు , కోశాధికారి కేనాగరాజు, జాయింట్ సెక్రెటరీ బి కోటేశ్వరరావు, గిరి,



నూజివీడు ఏసు, మహిళా అధ్యక్షురాలు పిల్లా రాజరాజేశ్వరి, హరికృష్ణ, భాషా తదితరులు ఉన్నారు.

# మాలల భవన నిర్మాణానికి సంపుర్ణ సహాకారం





**– రూ.1 లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మాలల సంక్షేమానికి కూటమి ప్రభుత్వాధినేతలు రాష్ట్రవ్యాప్తంగా నవబాటలు వేస్తోంటే,ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో ఆబాటలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు సంతోషం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగానే ఏలూరులో నిర్మాణ దశలో ఆగిపోయిన మాల భవనాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి తన సొంత నిధులు లక్షరూపాయలను విరాళంగా ప్రకటించడం ఆయనలోని సేవాగుణానికి ప్రతీక అని ప్రశంసించారు. మంగళవారం జన్మభూమి పార్క్ సమీపంలో నిర్మాణ దశలోనే అసంపూర్తిగా నిలిచిపోయిన మాల భవనాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి పరిశీలించారు. గతంలో ఇదే సమస్యను మాల సంఘాల నాయకులు ఆయన్ని కలిసి వివరించడంతో ఆ సమస్యను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు విచ్చేసిన ఆయనకు మాలసంఘాల ఫెడరేషన్‌నాయకులు పుష్ప గుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఇటువంటి వాటన్నింటికీ తాను దూరమని చెప్పిన ఎమ్మెల్యేచంటి వారిని బాధపెట్టకుండా ఆత్మీయంగావారి అభిమానాన్ని స్వీకరించారు. అనంతరం మాల భవనంతో పాటూ, పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చంటి అక్కడ పరిస్థితిని చూసి తక్షణమే స్పందించారు. భవనంలో ఒక గది నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సూచిస్తూ తన సొంత నిధులు లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. దీంతో మాల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల ఫెడరేషన్ నాయకులు చాగంటి సంజీవ్, డాక్టర్ మెండెం సంతోష్ కుమార్, పళ్లెం ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ ఎన్.సుధీర్‌బాబు,జాలా బాలాజీ, మాణిక్యాలరావు,పాము శామ్యూల్,గుడిపూడి రవి, మెండెం ఆనంద్, మేరుగు సత్యనారాయణ, సునీల్, దాసరి శ్యామ్,ఎన్.కార్తీక్,గొల్లకిరణ్, కనికెళ్లి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే సంతృప్తి

**– కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ నాయుడు**



**నరసాపురం, మేజర్ న్యూస్:** ఆర్థికంగా స్థిరపడిన చాలామంది వ్యక్తులు ఆపదలో ఉన్న వారిని చూస్తే మొఖం చాటేస్తారు. ఆ వ్యక్తి వైపుచూస్తే ఏదైనా సహాయం చేయాలి ఏమోనని భయ పడతారు. ప్రస్తుత సమాజంలో నేను,నాకుటుంబం బాగుండా లనే వారు ఎక్కువమంది ఉన్నారు.అటువంటి పరిస్థితులకు వ్యతిరేకంగా, సమాజసేవే ముఖ్యం అనుకునేవారు అరుదుగా ఉంటారు. అటువంటి అరుదైన వ్యక్తులలో కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ముందు వరసలో ఉన్నారు. అమెరికాలో సాఫ్ట్వేర్ కంపెనీ నిర్వహిస్తూ ఎంతో మంది కి ఉపాధి కల్పిస్తున్న నాయుడు స్వస్థలం నరసాపురం. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సంకల్పంతో మూడేళ్ల క్రితం కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్ ద్వారా కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రతి వారిని ఆదుకుంటున్నారు. నరసాపురంలో ప్రతిరోజు వందల మంది ఆయనను కలుస్తూ అనేక సమస్యలు వారి దృష్టికి తీసుకు వస్తారు. క్షణం తీరిక లేకపోయినా అవసరం కోసం వచ్చే వారిని ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారు. మంగళవారం ఒక వృద్ధురాలు ఆయన నివాసానికి వచ్చి సమస్యను వివరిస్తూ ఉండగా ఎంతో శ్రద్ధగా విని పరిష్కారానికి సలహా ఇచ్చారు. ఆయన నివాసంలో ఎంతోమంది ఉన్నప్పటికీ వృద్ధురాలు చెప్పే విషయాలను సావధానంగా వినడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనే సామెత నాయుడులో కనిపిస్తుందని పలువురు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి అని ఆయన అన్నారు. తన సంపాదనలో కొంత భాగాన్ని ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నామని అన్నారు.

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ.3కోట్ల85లక్షల 61వేల 549లు





**ద్వారకా తిరుమల,మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో మంఖళవారం ఉదయం ఆలయ ఇన్చార్జి ఈవో వేంద్ర త్రినాథ రావు ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 40 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపు లో శ్రీ వారికి నగదు రూపేణ రూ3,85,61,549లు ఆదాయం లభించినట్లు ఆలయ ఇన్చార్జి ఈవో త్రినాథ రావు తెలిపారు.అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 383 గ్రాముల బంగారం,12-008 కేజీల వెండి లభించినట్లు ఈఓ పేర్కొన్నారు.పాతనోట్లు 500(23),1000(4), 2000(7), అలాగే 20 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ క్రమంలో అన్ని విభాగాల సూపర్డెంట్లు, ఆలయ సిబ్బంది, సేవకులు, పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో క్రీడల పట్ల యువతకు మక్కువ ఉండాలి : రూరల్ ఎస్సై

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ డి.ఎస్.పి డి.శ్రావణ్ కుమార్,కైకలూరు రూరల్ సర్కిల్ సీఐ వి.రవికుమార్ ఆదేశాలపై రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న చటాకాయి, వదర్లపాడు, దొడ్డిపట్ల గ్రామాలలో ప్రజలకు రానున్న సంక్రాంతి పండగ నేపథ్యంలో జూదాలు వద్దు సాంప్రదాయ క్రీడలు ముద్దు అనే నినాదంతో ప్రచార కార్యక్రమాలను రూరల్ ఎస్సైరాంబాబు వారి సిబ్బందితో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలకు హాని కలిగించి పేకాట కోడి పందాలకు పండగ రోజుల్లో దూరంగా ఉండాలని, భవిష్యత్ తరాల వారికి సాంప్రదాయ క్రీడలను పట్ల మక్కువ కలిగే విధంగా పండగ రోజులలో యువతకు సాంప్రదాయ క్రీడలైనటువంటి కబడ్డీ, కోకో బాల్ బ్యాట్మెంటన్ వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించి యువతలో సాంప్రదాయ క్రీడలను పాల్గొనేలాగా ప్రోత్సహించాలని అన్నారు.

పేకాట కోడిపందాలకు పోలీసు వారి అనుమతులు ఉన్నాయని చెప్పే వారి మాటలు నమ్మవద్దని తెలిపారు.పేకాట కోడిపందాలు నిర్వహణ చేసిన లేదా పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,



పోలీస్ కేసులలో యువత ఉంటే వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని భవిష్యత్తులో వారు విదేశీయ ప్రయాణాలకు పోలీస్ కేసులు ఆటంకాలుగా ఉంటాయని తల్లిదండ్రులు గమనించి వారి పిల్లలను ఇటువంటి కోడిపందాలు పేకాట లకు వెళ్లకుండా కట్టడి చేయాలని ఎస్సై రాంబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో సి సి రోడ్లు నిర్మాణం

**- పరిశీలించిన సర్పంచ్ చిర్రి జగదాంబ,వార్డు మెంబర్లు**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్లను వార్డు మెంబర్లతో కలిసి సర్పంచ్ చిర్రి జగదాంబ మంగళవారం పరిశీలించారు. గ్రామపంచాయతీలో ఇప్పటివరకు కోటి రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం జరిగినట్లు వెల్లడించారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జీలుగుమిల్లి గ్రామపంచాయతీ పై ప్రత్యేక దృష్టి సారించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నోసుకొని పి.రాజవరం వెళ్లే రహదారికి కోటి రూపాయలతో రోడ్డు నిర్మించడం సంతోషకరమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సిసి రోడ్లు నిర్మించిన అన్ని రహదారులకు డ్రైనేజీలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామపంచాయతీని ప్రగతి పథంలోకి తీసుకువెళ్లనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పొట్ట సీత, నారం వెంకటలక్ష్మి, సోయం కళావతి, కుసుమ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్. కస్తూరి, కార్యదర్శి. పాలడుగుల అశోక్, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, గ్రామస్తులు అందుగుల గిరీష్ వర్మ, గుండె వజ్రం తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళలో కారం కొట్టి కత్తితో వ్యక్తిపై దాడి

**నూజివీడు, మేజర్‌న్యూస్ :** కళ్ళల్లో కారం కొట్టి వ్యక్తిపై కత్తితో దాడి చేసిన సంఘటన నూజివీడు పట్టణంలో మంగళవారం తీవ్ర సంచలనం కలిగించింది. నూజివీడు పట్టణ పరిధిలోని కృష్ణ విలాస్ కాలనీ చిరు వ్యాపారి పులేరు వెంకట సాంబశివరావు పై పాత తగాదా నేపథ్యంలో బాబి అనే వ్యక్తి కళ్ళల్లో కారం కొట్టి ముసుగు వేసి కత్తితో దాడి చేసినట్లు బాధితుడు సాంబశివరావు తెలిపారు.

కత్తిపోట్లతో తీవ్ర గాయాల పాలైన సాంబశివరావును సమీపంలోని వారు ఆసుపత్రికి తరలించారు. పట్టణ పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## శ్రీ ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి వారి దేవస్థానములో పుస్తకావిష్కరణ



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పుప్పాల వెంకట కృష్ణ మోహన్ వ్రాసిన గ్రంథం 'అధ్యయనోత్సవాల వైభవం' ఉభయ వేదాంత పండితులు శ్రీమాన్ కిడాంబి వేంకటాచార్య స్వామి హస్తాల మీదుగా ఉభయ వేదాంత పండితులు శ్రీమాన్ ఈయ్యుణ్ణి సింగరాచార్య స్వామి, ప్రధాన అర్చకులు శ్రీమాన్ పెద్దింటి రామ్ మోహన్ స్వామి సమక్షంలో మంగళవారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వైయన్ కళాశాల సెక్రటరీ డాక్టర్ చినిమిల్లి సత్యనారా యణ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థం, విశేష ప్రసాదాలు స్వీకరించారు.

స్థానమాచార్యులైన కిడాంబి వేంకటాచార్య స్వామి వారు ఈయుణ్ణి అళహ సింగరాచార్య స్వామి వారు ముక్కోటి ముందు 10 రోజులు జరిగే పగల్ పత్తు తరువాత 10 రోజులు జరిగే రాపత్తు విశేషాలు గూర్చి అనుగ్రహ భాషణం చేశారు. గ్రంధాన్ని భక్తులకు ఉచితంగా దాసుడు పుప్పాల వెంకట కృష్ణ మోహన్, శ్రీ భాష్యకార భగవత్ భాగవత సేవా ట్రస్ట్ ద్వారా అందచేసారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు నేత తెలగంశెట్టి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** ఆశావర్కర్‌ల సమస్యలపై కుటుంబ సంక్షేమశాఖ అధికారులు యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని తూర్పుతాళ్ళు పీహెచ్సీ వద్ద ఆశా కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నెలలు కావస్తున్నా జీఓలువిడుదల కాకపోవడంతో ఆశావర్కర్స్ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు .60 నుండి 62సం?లకు వయస్సు పెంపుదల జీఓ రాకపోవడంతో ఆశావర్కర్లు తీవ్ర ఆందోళనకు గురతున్నారన్నారు. రిటైర్మెంట్ అయ్యిన ఆశాలకు బెనిఫిట్ కూడా అందలేదన్నారు. అనేకమంది ఆశావర్కర్లు ఈ కాలంలో మరణించారు. వీరికి బీమా సౌకర్యం కూడా వర్తించలేదు.

ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ పనిచేయని సెల్ ఫోన్స్‌తో మెజారిటీ ఆశాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని ఒత్తిడి తగ్గించాలన్నారు.ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి ఒప్పంద జిఓలు జారీ చేయాలన్నారు. ప్రభుత్వ రికార్డులు అందించి, కార్మిక చట్టాలు వర్తింప జేయాలన్నారు ఈ కార్యక్రమంలో బి.ఆదిలక్ష్మి, ఏ.సత్యవతి, పి.శ్రీదేవి, డి.దయశీల,టి.లక్ష్మీ ప్రసన్న, జి.బాబి, సీహెచ్. సూర్య రేఖ తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు ఇతర అసాంఘిక కార్యక్రమాలపై నిషేధం

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండల పరిధిలో హైకోర్టు ఆదేశాల మేరకుకోడి పందాలు ఇతర అసాంఘిక కార్యక్రమాలపై నిషేధం అమలు చేస్తున్నట్టు తహసిల్దార్ బి.రమాదేవి తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం వీటి నిరోధానికి ఏర్పాటుచేసిన మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, పంట పొలాలు, తోటలు, బహిరంగ ప్రదేశాల్లో కోడిపందాలు, గుండాట, జూదం, అక్రమ మద్యం ఇతర సాంఘిక కార్యక్రమాలు నిర్వహణ- వీటి నిరోధానికి చట్టపరంగా తీసుకునే చర్యలపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని కమిటీ సభ్యులను కోరారు. గ్రామస్థాయిలో ముందస్తు సమావేశాలు ఏర్పాటు చేసి ఇవి జరిగే అవకాశం ఉన్న స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కోరారు. కోడిపందాలు వేసే వారిని గుర్తించటం,కోడి పందాలు ఇతర సాంఘిక కార్యక్రమాలకు వినియోగించే వివిధ వస్తువులను పోలీసులకు అప్పగించవలసిందిగా తెలియజేయాలని చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి,ఎస్సై సుధాకర్,పశుసంవర్ధకశాఖఅధికారి డాక్టర్ రమ్యశ్రీ పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారి శుభమ్‌కి శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ సభ్యులు




**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారి శుభమ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా అటవి శాఖ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అటవీశాఖ జిల్లా అధికారిగా నియమితులైన శుభమ్ పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే.రాంబాబు,జనరల్ సెక్రెటరీ బి.ప్రసాద్,ఉపాధ్యక్షులు వి.ఏసు పండు,జాయింట్ సెక్రెటరీ డి.శ్రీను, ట్రెజరర్ జి.మారేష్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 9న పెంటపాడు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ప్లేస్మెంట్ డ్రైవ్

**పెంటపాడు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో పెంటపాడు డి.ఆర్.జి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు ఈ నెల 9వ తేదీన ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అదికారి పి.లోకమాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో టీంలీజ్ ,ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, కావున 18-30 సంవత్సరాలు మధ్య వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ లింక్ ద్వారా naipunyam.ap.gov.in రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంట ర్వ్యూలకు హాజరు కాగలరని, ఇతర వివరములకు ప్రసన్న నెం.7013 896277 నందు సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

## ఉద్యోగం చేస్తూ మరణించిన వ్యక్తి కుమారుడుకి కారుణ్య నియామకం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కంది ఉమాసాయి కుమార్‌కు మంగళవారం సాయంత్రం మేయర్ ఛాంబర్‌లో కారుణ్య నియామక ఉత్తర్వులను నగరపాలక సంస్థ కో-ఆప్షన్‌సభ్యులు ఎస్ఎమ్ఆర్ పెదబాబు, కమిషనర్ ఏ.భాను ప్రతాప్ అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపుకమిషనర్ జి.చంద్రయ్య, మున్సిపల్ ఇంజనీర్ సురేంద్రబాబు, సూపరిండెంట్, ఎండి సిరాజుద్దీన్ తదితరులు ఉన్నారు .

# సేవకు చిరునామాగా మారిన నడపన జగపతి

## – జీవి ఎస్‌విఆర్ఎం పాఠశాలకు రూ.25 వేల విరాళం





**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక జీవి ఎస్‌వి ఆర్ ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు 25 వేల రూపాయలు హెడ్ మాస్టర్ భవాని ప్రసాద్ రాయపూడికి నడపన జగపతి అందజేశారు. ఇతర ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధికి సహకరిస్తున్న నిజమైన దాత నిజమైన సేవకు చిరునామాగా నిలిచారు నడపన జగపతి రావు. ఆయన పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో ఓ చిన్న రైతు కుటుంబంలో జన్మించారా యన. ఐటిఐ చదువుకొని ఎలక్ట్రిషన్‌గా జీవితాన్ని ప్రారంభించిన నడపన జగపతి, అనతికాలంలోనే ఇంతింతై వటుడింతై అన్నచందంగా,కృషి, పట్టుదల, కార్య దక్షతలను ఆయుధాలుగా చేసుకుని అసమాన్యుడిగా ఎదిగారు. మంచి మనసున్న మనిషిగా, సేవకు ప్రతిరూపంగా, పాలకొల్లు నియోజకవర్గ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. డబ్బు సంపాదించడం గొప్ప కాదని,సంపాదించిన డబ్బును సక్రమంగా వినియో గించడం, ఉన్నంతలో పదిమందికి సహాయపడడం గొప్ప లక్షణమని ఆయన తరచు అంటూ ఉంటారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న అనేకమంది పేదలకు,ఆపన్నులకు జగపతి సహాయం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి సహాయపడడం, మంచి పనులకు నేనున్నానంటూ ముందు ఉండడం ఆయనకు నిత్య కృత్యంగా మారిందంటే అతిశయోక్తి కాదు. ఈ విషయమై జగపతి పాత్రికేయులతో మాట్లాడుతూ సేవ చేయడంలో ఉండే ఆనందం వెలకట్టలేనిదన్నారు. తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తమ పిల్లలకు సేవా భావాన్ని నేర్పాలని,ఉన్నంతలో పదిమందికి సహాయం చేసినప్పుడే జన్మ సార్థకం అవుతుందని చెప్పారు. భవిష్యత్తులో తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు.

## జల, వాయు, భూకాలుష్య నియంత్రణకు చర్యలు



**భీమవరం, మేజర్ న్యూస్:** జల, వాయు, భూ కాలుష్య నియంత్రణ మార్గాలను ఆలోచించి అమలు చేయడంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో వివిధ మార్గాల ద్వారా పోగవుతున్న చెత్తను నియంత్రించేందుకు మున్సిపల్, ఇరిగేషన్,డ్వామా, ఫిషరీస్,డిఆర్ డి ఏ, టూరిజం శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ప్రధానంగా గృహాలు,వాణిజ్య సముదాయాల ద్వారా పోవుగవుతున్న చెత్త, నీటి వనరుల ద్వారా చేరుకుంటున్న చెత్త,ఆక్వా తదితర రంగాల వస్తున్న వ్యర్థ పదార్థాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలను విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి మరియు సంఘ సేవకులు డి.మధుసూదనరావుతో అధికారులకు అవగాహన కల్పించారు. నానాటికి డంపింగ్ యార్డ్ సమస్య జఠిలంగా మారుతుందని, సమస్యను ఎదుర్కోవడానికి శాశ్వత చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆర్థిక భారం పడకుండా ఏజెన్సీలు చెత్తను సేకరించి వారు వివిధ వనరులుగా వినియోగించుకునేందుకు గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి మరియు సంఘ సేవకులు డి. మధుసూధనరావు, తణుకు మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉదయ భాస్కర్, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర రావు, మత్స్య శాఖ ఎఫ్ డి ఓ వివేక్, జిల్లా టూరిజం అధికారి ఏ.అప్పా రావు, డి ఆర్ డి ఏ కుసుమ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పరిశీలన



ముసునూరు,మేజర్ న్యూస్: జిల్లాలో ఎన్.టీ.ఆర్ భరోసా ఫించన్‌లులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం గుంటూరు,విజయవాడ, ఒంగోలు నుండి వచ్చిన ప్రభుత్వ డాక్టర్‌లు పరిశీలన చేశారు.ఈ కార్యక్ర మంలో బాగంగా జిల్లాలోని ముసునూరు మండలంలో 48 మంది ఫించన్ దారులు, చింతలపూడి అర్బన్‌లో 25 ఫించన్లదారుల ఇళ్లకు వెళ్లి వారి అర్హతను పరిశీలించి ప్రభుత్వం నకు నివేదిక ఇవ్వనున్నారు. 1వ టీం చింతలపూడి మున్సిపాలిటీ నుండి 2వ టీం ముసునూరు మండలం రమణక్కపేట నుండి, 3వ టీం ముసునూరు మండలం చింతలవల్లి గ్రామం నుండి పరిశీలన మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంను డి.ఆర్.డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్ డా.ఆర్.విజయరాజు, డి.సి.హెచ్.ఎస్ పాల్ సతీష్, ఎంపిడిఓ జి.రాణి, మున్సిపల్ కమిషనర్ డా.డి.పావని పర్యవేక్షించారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





**పెదపాడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత,విద్యార్థునుల వసతి గదుల పరిశుభ్రతపైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుంచే చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని ఇది విద్యార్థునులకు మరింత రక్షణ కల్పిస్తుందని సూచించారు. సిబ్బందితో పరిశుభ్రత మెరుగుపరచాలని అలాగే వారి రక్షణ కోసం మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం విద్యార్థునులకు చట్టాల పైన అవగాహన కలిగించారు. ఎటువంటి పరిస్థితుల్లో లైన న్యాయసహాయం అవసరమైన 15100 సంప్రదిం చవచ్చుని సూచించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు కె.శ్రీనాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏ వస్తువును కొన్న తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని,వస్తులోపమైన, సేవలలో లోపమైన జిల్లా వినియోగదారుల ఫోరం ను సంప్రదించవచ్చని సూచించారు. న్యాయవాది కే సునీత మాట్లాడుతూ నేటి మహిళలు సమాజంలో మరింత ఆత్మ విశ్వాసముతో జీవించాలని,జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనడానికి చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి. ఝాన్సీ, లైబ్రరీన్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా సాగులో యాంటీబయటిక్ నియంత్రించాలి : జేసి ధాత్రి రెడ్డి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆక్వా సాగులో యాంటీబయటిక్ నియంత్రించేందుకు ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అధ్యక్షతన జరిగింది. రొయ్యల సాగులో నిషేధిత యాంటీబ యటిక్స్ వినియోగం వాడటం వల్ల సదరు అవశేషాలు రొయ్యలలో పేరుకొని అమెరికా, యూరోపియన్ దేశాలు, జపాన్ తదితర దేశాల్లో మన ఎగుమతి కాబడుతున్న మన దేశపు రొయ్యల కన్సైనమెంట్స్ నిరాకరించబడుతున్నాయని , ఈ దృష్ట్యా ప్రభుత్వ జి.వో.యం యస్ నెం.2 ప్రకారం జిల్లా స్థాయి కమిటీ సమావేశమై జిల్లాలోని మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు/ మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు నేతృత్వంలో రెవెన్యూ, పోలీసు, ఎమ్‌పేడా, డ్రగ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ ఇన్స్పెక్టర్, శాఖల సమన్వయంతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీలు తరచుగా అక్వా షాపులు, పీడీ మిల్స్, ఆక్వా చెరువులు మొదలైన వాటిపై తనిఖీ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పీ.ధాత్రి రెడ్డి అదేశించారు. దీనితో పాటుగా ఆక్వా రైతులు రొయ్యలు కొనుగోలుదారులు మొదలగు వారికి అవగాహన కల్పించాలని, ట్రినిటిలిటి నిమిత్తం అన్నీ ఆక్వా చెరువులు ఆక్వా బిజినెస్ ఆపరేషన్ అప్‌సాడా చట్ట పరిధిలో లైసెన్స్ జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు,డిప్యూటీ డైరెక్టర్ (ఎంపేడా) భీమవరం,టి.జి. మనోజ్ కుమార్,అడిషనల్ డ్రగ్ కంట్రోల్ డిపార్ట్మెంట్,డి.బి.ఎం.కె చక్రవర్తి, ఫుడ్స్ సెఫ్టీ ఆఫీసర్ కె.రామరాజు, కె.ఎస్.వి. నాగలింగ చార్యులు జిల్లా మత్స్య శాఖ అధికారి కె.ఎస్.వి. నాగలింగ చార్యులు,అసిస్టెంట్ డైరెక్టర్లు బి. నర్సయ్య ,బి.రాజ్ కుమార్ ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్. ఎం. భవిత, టెక్నికల్ అసిస్టెంట్ (ఎంపేడా), దుర్గారావు,ఆక్వారైతులు పి.బోసు రాజు ,రామభద్రిరాజు పాల్గొన్నారు.

## 12 వరకు ఎస్సీ కులగణనపై అభ్యంతరాల స్వీకరణ



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యం తరాల స్వీకరణ గడువును జనవరి 12 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి తెలిపారు. 7వ తేదీతో గడువు ముగియ నుండటంతో మరొక 5 రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తా రన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.

## జాబ్ మేళాలో 16 మందికి ఉద్యోగాలు

**కామవరపుకోట,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో కామవరపుకోట మండలం తడికలపూడిలోని మహిళా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా 45 మంది యువత హాజరు కాగా వారిలో 16 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఏలూరు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబుతెలిపారు.

ఈ జాబ్ మేళాలో హెూమ్ కేర్ సర్వీసెస్, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ బి.రిబాకా శామ్యూల్, సిడెప్ జెడిఏమ్ పార్థ సారథి, జిల్లా ప్లేస్మెంట్ అధికారి కె ప్రవీణ్ , కోఆర్డినేటర్ కార్తీక్ పాల్గొన్నారు.

# అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ





**– దివ్యాంగులకు అన్ని విధాలా అండ : జిల్లా కలెక్టర్**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** అంధులకోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిని రూపొందించిన లూయిస్ బ్రెయిలీ అక్షర ప్రధాతని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్బంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల,వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో బ్రెయిల్ లిపిలో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్బంగా అంధులతో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు అంధులకు వాకింగ్ స్టిక్స్‌ను అందజేశారు. ఈ సందర్బంగా పలువురు అంధులు పాటలు పాడి అందరిని ఆలరించారు. అంధుల సంక్షేమ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ రవీంద్రబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల లిపిని కనుగొనడం గొప్ప విషయమని ఆ లిపిని ఉపయోగించుకొని చాలామంది ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు జిల్లా యంత్రాంగం దివ్యాంగుల సంక్షేమం కోసం అండగా నిలుస్తుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ అంధుల అభ్యున్నతికి లూయిస్ బ్రెయిలీ ఎంతో కృషి చేశారన్నారు.విద్యా, వికాసానికి కనిపెట్టిన బ్రెయిలీ లిపితో అంధులు సమాజంలో మనోధైర్యంతో పనిచేస్తున్నారన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పట్టుదలకు మారుపేరు అయిన లూయిస్ బ్రెయిలీ వైకల్యాన్ని జయించిన మహనీయుడని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమ ఉద్యోగుల సంఘ నాయకులు వీరభధ్ర రావు మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి చూపుతున్న ఆధరణ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, పూర్వపు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు,ప్రస్తుత అసిస్టెంట్ డైరెక్టర్ బి. రామ్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ ప్రతినిధులు వీరభధ్రరావు, రాధారాణి, పలువురు అంధ ఉద్యోగులు, విద్యార్థిని ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బేతపూడి జడ్‌పి హైస్కూల్ ఆకస్మిక సందర్శన

**– విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన జెసి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, విద్యార్థి దశలో బాగా చదువుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం భీమవరం మండలం బేతపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించిచారు. విద్యార్థులతో మమేకమై గంటకు పైగా విద్యార్థులతో ముచ్చటించారు. పాఠాలు ఎలా చదువుకోవాలి, పరీక్షలలో ఎలా చదువుకోవాలి, రాయాలి, తదితర విషయాలపై పలు సూచనలు, సలహాలను విద్యార్థులకు అందించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే మంచి విద్యను అభ్యసించాలన్నారు. చదువు ఉన్నత స్థాయికి చేరుసుందని, మంచిగా చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షిం చారు. విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చుని ఉపాధ్యాయురాలు చెప్పుచున్న పాఠాలను ఆలకించారు. ప్రతి విద్యార్థి గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని, చదువు జ్ఞానంతో పాటు సంస్కారము నేర్పుతోందని చెప్పారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని అన్నారు. ఉపాధ్యాయులు మరింత శ్రద్ధతో పిల్లలకు విద్యతో పాటు మంచి అలవాట్లు నేర్పాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యార్థులతో కలిసి కింద కూర్చుని సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంలో తహసిల్దార్ రావి రాంబాబు, మండల సర్వేర్ జి.నాగబాబు, ఆర్డబ్ల్యూఎస్, ఎండోమెంట్స్ అధికారులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడులో అక్రమ మైనింగ్ జరగటం లేదు

**– టిడిపి నేతల స్పష్టీకరణ**




**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరుగుతుందంటూ, దానికి రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వైసిపి నాయకులతో జరిపిస్తున్నారని గన్నవరం నియోజకవర్గ టిడిపి నాయకులు చేసిన ఆరోపణలను మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావుతో తెలుగుదేశం పార్టీ నాయకులు ఖండించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా అభివృద్ధి కుంటుపడిన నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి పార్థసారథి పై అసత్య ఆరోపణలు చేయటం సమంజసం కాదని హితవు పలికారు. విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో ఉన్న తన సొంత పొలంలో ఒక ఎకరం భూమిని అభివృద్ధి చేసే క్రమంలో మట్టి అవసరమైన వారికి ఉచితంగా అందించినట్లు కాపా శ్రీనివాసరావు తెలిపారు. నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలోని నల్లగట్టు వద్ద అక్రమ మైనింగ్ జరగడంతో తహసిల్దార్ కు ఫిర్యాదు చేసి జెసిబిని ట్రాక్టర్లను పట్టించినట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ విషయాలను తెలుసుకోకుండా మంత్రి పార్థసారథి పై బురద చల్లడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. టిడిపి నాయకులు లింగమనేని కిషోర్ మాట్లాడుతూ ముసునూరు మండలం చిల్లబోయినపల్లి గ్రామంలో ఉన్న క్వారీకి అనుమతులు ఉన్నాయని, ఆ విషయం తెలుసుకోకుండా గన్నవరం టిడిపి నాయకులు ఆరోపణలు చేయటం సరైన చర్య కాదన్నారు. కడియాల సతీష్ అనే వ్యక్తి తనకు కొంత నగదు బాకీ ఉన్న కారణంగా, గత ఎనిమిది నెలల క్రితం అతనికి సంబంధించిన లారీలను తాను కొనుగోలు చేసినట్లు తెలిపారు. అంతేగాని నూజివీడు నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి, అక్రమ మైనింగ్ జరగలేదని స్పష్టం చేశారు. అక్రమ మైనింగ్ పై తాను చర్చకు సిద్ధమన్నారు.

## నేటి నుండి సంక్రాంతి ముగ్గుల పోటీలు

**– మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుదడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**రాష్ట్ర జలవనరులు మంత్రి కార్యాలయంలో విలేకరులకు పోటీలను వివరాలను వెల్లడించారు. సంక్రాంతి పండగ విశిష్టతకు స్వాగతం పలికేది రంగవల్లులు. అటువంటి మన సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పాలని సంక్రాంతి సంబరాల్లో భాగంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాలుగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు ముగ్గుల పోటీలు ఈనెల 08వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ పోటీలు 8వ తేదీ ఉదయం 9 గంటలకు పాలకొల్లు పట్టణ స్థాయిలో శ్రీనివాస డీలక్స్ రోడ్‌లో, 9వ తేదీ యలమంచిలి మండల స్థాయిలో యలమంచిలి జడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో,10 వ తేదీ పాలకొల్లు మండల స్థాయిలో లంకలకోడేరు గ్రామ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ సెంటర్లో,11 వ తేదీ పోడూరు మండల స్థాయిలో జున్నూరు గ్రామ దేవళ్ళ ప్రసాదు ఇంటి వద్ద జరుగుతాయని వివరించారు. ఆయా స్థాయిల్లో జరిగే పోటీల్లో పదిమందిని విజేతలగా ఎంపిక చేసి బహుమతులు అందిస్తామన్నాని తెలిపారు. వీరందరికీ 13వ తేదీన బి.ఆర్.యం.వి.యం హైస్కూల్ గ్రౌండులో జరిగే సంక్రాంతి సంబరాల్లో నియోజక వర్గస్థాయి ముగ్గుల పోటిలు నిర్వహించబడును. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా టివి, రెండవ బహుమతిగా ఫ్రిజ్,మూడవ బహుమతిగా గ్రైండరు తోపాటు 5 ప్రత్యేక బహుమతులు, పోటీలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతి అందిస్తామని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, గొటుముక్కల సూర్యనారాయణ రాజు, కోడి విజయభాస్కర్, మామిడిశెట్టి పెద్దిరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో తనిఖీ చేసిన జోనల్ చైర్మన్

**– విశాఖ బస్సు ఎమ్మెల్యే శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించిన అప్పల నాయుడు**





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తాడేపల్లిగూడెం డిపో కార్యాలయాన్ని (బస్టాండ్) మంగళవారం ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన బస్టాండ్ ఆవరణలో ఉన్నటువంటి వివిధ స్టాళ్లను, సైకిల్ స్టాండ్ లను ఆయన పరిశీలించారు. వ్యాపారస్తులు అందరూ కూడా నికర ధరలు మాత్రమే ప్రయాణికుల దగ్గర వసూలు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు అందిస్తున్న సేవలు గురించి డిపో మేనేజర్ మూర్తి ని, అసిస్టెంట్ మేనేజర్ సుధారాణి ని అడిగివివరాలు తెలుసుకున్నారు.ప్రజలకు సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు, ఉద్యోగులకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలన్నారు. అనంతరం డిపోగ్యారేజీని,పార్శిల్,కొరియర్‌రవాణా కార్యాలయాన్ని, డిపో మేనేజర్ కార్యాలయాన్ని పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా బస్టాండ్ డిపో ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రెడ్డి అప్పలనాయుడు నిర్వహించారు. తాడేపల్లిగూడెం నుండి విశాఖపట్నం వరకు ప్రత్యేక బస్సును శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి బస్సును ప్రారంభోత్సవం చేశారు. జోనల్ చైర్మన్ వెంట ఏలూరు డిపో మేనేజర్ మూర్తి, అసిస్టెంట్ మేనేజర్ సుధారాణి, యూనియన్ లీడర్లు, డీఎంఈ జి.మాధవ రావు, పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది సెక్యూరిటీ సూపర్వైజర్స్ ఆఫీసు సిబ్బందులు,వివిధ హోదాల్లో ఉన్నజనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.